# 'వద్దనుకొన్న నవతిని కోరి రమ్మన్నాను'

రచయిత:

తోలేటి గంగాధరము, ఎం. ఏ.

క్రిస్టమసు సెలవులలో అయినది రిచ్చార్డు ప్రథమదర్శనం. ప్రథమదర్శనంలోనే ప్రేమ బీజాలు ఒండొరుల హృదయాల్లో పాతుకొన్నాయి. నేను అంతవరకు చూచిన మగవాళ్ళల్లో అంతటి అందగాడు లేడని నా అభిప్రాయం. మనిషి ఆజానుబాహు విగ్రహం. జుట్టు ఉంగరాల మెలికలది.

మీనంబాకంలో మా యింటివద్ద కొన్నాళ్లు ఉన్నాడు. అతడు విమానచోదకుడు. విమానాలన్నా, విమానచోదనమన్నా నాకు అమితభయం. అయినా అతని ముగ్ధమోహనరూపం ఎదట కనిపించినంతసేపూ అతని విమానచోదన వృత్తినిగూర్చి నేను పూర్తిగా మరిచిపోయేదాన్ని.

ఒకనాడు మేము ఇద్దరమూ కారుమీద షికారుకు పోయాము. అది వెన్నెలరాత్రి. కొంతదూరం అట్లా షికారుకుపోయి ఒక మైదానంమీద ఉపవిష్టులమై ఇష్టాగోష్ఠి చెప్పుకుంటూ వున్నాము. తన్ను పెళ్లాడవలసిందిగా అతను నన్ను కోరినాడు.

అతన్ని నేను నిండారా ప్రేమించివున్నాను అయినా అతడు విమానచోదకుడు అయిన కారణంచేత నేను మనస్సులో ఎట్లావున్నా నోటితో నిన్ను పెళ్లాడుతానని చెప్పలేకపోయినాను.

నావహానానికి రిచ్చార్డు ఆశ్చర్యపడ్డాడు. నన్ను దగ్గరకు తీసుకుని బదులుచెప్పవా అని ప్రార్థనామృదూక్తులు వెలువరించాడు. నీకు నామీద ప్రేమలేదా అని ముదలకించాడు.

'నీమీద నాకు ప్రేమలేకపోలేదు కాని నిన్ను నేను పెళ్లాడితే నాకు నిమిషమేనా జీవితాంతంవరకూ శాంతిఅనేది వుండదు. విమానాలన్నా, విమాన చోదనమన్నా నాకు గుండెదడ. విమానచోదనం నీప్రధానవృత్తి. డబ్బుసంపాదనకు మరోవృత్తిలేదా?' అని నే నన్నాను.

'మీనంబాకంలో నిత్యమూ విమానాలను చూస్తూనేవుంటావు. విమానాలను నడపడంకూడా మోటారులను నడపడంలాంటిదే కాని మరోటికాదు. విమానాల్నికూడా ఎవరో ఒకరు నడపాలికదా?' అని అతను అన్నాడు.

'అవును. ఎవరోఒకరు నడపాలి. కాని నా భర్తమాత్రం విమానచోదకుడు కాకూడదు' అని నే నన్నాను.

'నేను నడిపినవిమానం ఇంతవఱకు ఒక్కసారికూడ భగ్నంకాలేదు.' అని అతను అన్నాడు.

'కావచ్చు. మూడేండ్లక్రితం ఒకడే ఒకడైన నాసోదరుడు విమానం భగ్నమై ప్రా

ణాలుపాశాడు.' అని నేను అన్నాను. ఆ మాటలు అంటూవుండగా నాచెక్కిళ్ళమీద అశ్రుధారలు ప్రవాహం కట్టినాయి.

అశ్రుధారలు కట్టుపడి చెక్కిళ్లు చెమ్మఆరేవరకు అతను నన్ను ముద్దులతో ముంచేశాడు. విమానంలో ప్రయాణంఅంటే నాకు ప్రాణంకంటె ప్రియమైంది అని చివరను అన్నాడు.

'విమానచోదనం నేను మానలేను. మానివేస్తే నేను బ్రతికివుండీ చచ్చినవాడిని అవుతాను.' అని అన్నాడు.

'అల్లాఅయితే నాకంటె కూడా నీకు అదే ప్రియతమమైంది అన్నమాట' అని అన్నాను.

ఆమెవైపు నిర్ఘాంతపోయి చూశాడు. 'నిన్ను ప్రేమించినట్లు నేను మరి ఏస్త్రీనిన్ని ప్రేమించి వుండలేదు; ఇకమీద ప్రేమించను కూడాను. కాని విమానచోదనం మానివేస్తే నేను పంజరంలో చిలకవంటు అవుతాను. ప్రమాదసహితం కాని వృత్తియేదిన్నీ లేదనే సంగతి నీవు గ్రహించవలసివుంది. నిన్ను విడిచి నేను బ్రతకలేను. విమానచోదనం వదిలిన్నీ నేను బ్రతకలేను.' అని అన్నాడు.

జాగ్రదవస్థలోనూ, స్వప్నావస్థలోనూ, నిద్రావస్థలోనూ సుఖంగా బ్రతికివస్తాడనినమ్మడానికి వీలులేని వృత్తిలో వున్న రిచ్చార్డును భర్తగా స్వీకరించడానికి నాకు ధైర్యంచాలకపోయింది.

నానిశ్చయంవిని అతను కళ్ళకు నీళ్ళు తెచ్చుకున్నాడు. అతన్ని చూచి నాకున్నూ దుఃఖం వచ్చింది. ఎప్పటికేనా నా అభిప్రాయం మార్చగలననే ధైర్యం అతనికి వున్నట్లు అతని ధోరణివల్ల నేను తెలుసుకోగలిగాను. కాని ఎప్పటికీ నా నిశ్చయం సడలదని నాకు తెలుసు.

కొన్నాళ్ళకు అతగాడు తన స్వస్థలమైన కరాచీ వెళ్ళిపోయాడు. తరుచు వుత్తరాలు వ్రాస్తూ వుండేవాడు. ఆవుత్తరాల్లోని ప్రతీ అక్షరమూ నాయందు అతనికిగల ప్రేమనూ, విమానచోదనవృత్తిమీద అతనికిగల అభిమానమునూ వెదజల్లుతూవుండేది. ఒక్కొక్కప్పుడు నాలోనేను అతను నన్ను కంటె విమానచోదకవృత్యాన్నే హెచ్చుగా ప్రేమిస్తున్నాడనే అనుమానంతో అసూయపడేదాన్ని. కాని ఇంతలో నేను అతన్ని ఎంతగా గాఢంగా ప్రేమిస్తున్నానో అతనూ నన్ను అంత గాఢంగా ప్రేమిస్తున్నాడని తెలుసుకోగలిగేదాన్ని.

కొన్నాళ్ళకు అతను తిరిగి పనిమీద విమానంబాకం వచ్చేడు. వివాహవిషయ ప్రస్తావన తెచ్చేడు. నాతలిదండ్రులకు మనస్కరించింది. అయినా నాఅభ్యంతరానికి వాళ్లుకూడా అనుకూలపడ్డారు. విశ్వప్రయత్నం చేసినా రిచ్చార్డు తలంపు నెరవేరిందికాదు.

తుదకు అతను అన్నాడు. 'విమానచోదనంకంటె నేను దేన్నికూడా అతిగా ప్రేమించలేననుకున్నాను. కాని నిన్నువదిలి నేను ఇప్పుడు విమానచోదకుణ్ణి కాలేను. నేనుమరో వృత్తి చూసుకుంటాను. ఇప్పుడు నన్ను పెళ్లాడ్డానికి నీకు ఏమన్నా అభ్యంతరంవుందా?'

అభ్యంతరంలేదు అనడానికి సూచనగా నేను అతనిచేతుల్లో వ్రాలాను. ఇంతలో అతని మొగంకేసి నిదానించి చూశాను. తపోవిఘ్నమైన వానిముఖంమీద కనిపించే అశాంతి స్పష్టంగా అతని ముఖంమీద ముద్రితమైవుంది. కాని కాలపురుషుడు ఆ అశాంతిని తొలగించివేయగలడని నేను త్రికరణశుద్ధిగా నమ్మినాను.

పెళ్ళిముహూర్తం ఇంకా [illegible]యం కాకుండానే వారికి రంగూన్‌లో బర్మాఆయిల్

కంపెనీలో పెద్ద ఉద్యోగంఅయింది. ఉద్యోగంలో చేరటానికి ముందే పెళ్ళిఅయింది. మేము అంత దూరప్రదేశానికి పోవలసివచ్చినందుకు నాతల్లిదండ్రులు మొదట్లో కొంచెం కించపడ్డారు. అయినా మమ్మల్ని మద్రాసు హార్బరులో ఓడమీదకు వాళ్లు సంతోషపూర్వకముగానే ఎక్కించి వీడ్కోలిచ్చేరు.

రంగూన్‌లో మాకు నిర్ణయించబడ్డ గృహం అతి సుందరమైంది. రిచ్చార్డు నన్ను అతి ప్రేమతో చూస్తూవున్నాడు. ఏస్త్రీకి కాని ఇంతటి ప్రేమాస్పదుడయిన భర్త వుండడని నాలో నేను సంబరపడేదాన్ని.

సర్వకాల సర్వావస్థలయందు అతనికి సంతోషం కూర్చాలనే సంకల్పంతో నేను కంటిలో వత్తిపెట్టుకుని పనిచేశేదాన్ని. కాని ఇప్పుడు అతని ముఖంమీద పూర్వంవుండే సహజమైన సంతోషముద్ర కానరావడం లేదు. నడవడిలో పూర్వపు చులుకుతనం కూడాలేదు. విమానాలను గురించి కాని, విమానచోదనాన్ని గురించికాని అతను ఎప్పుడూ నావద్ద పరాకునైనా ప్రస్తావించడం మానివేశాడు.

నన్ను అతను నిష్కల్మషంగా, గాఢంగా ప్రేమించాడు. నాకోసం అతను అపూర్వమైన త్యాగంచేశాడు. ఇక ఆవిషయమై ప్రస్తావించడం అతని మతంలోదికాదు. అయినా పంజరములో వుంచబడ్డ కీరానికి పూర్వపు చెలాకీ ఎల్లావస్తుంది ?

ఒక ఆదివారం మిత్రులతో కలసి మేము ఉభయులమూ క్లబ్బుకి వెళ్లాము. సరదాగా కాలక్షేపం చేస్తున్నాము. ఇంతలో విమానాలవరుస ఒకటి పైన ఎగురుతూవుండడం తెలియవచ్చింది. వాటిధ్వని బ్రహ్మాండ గోళాని పగిల్చేదిగావుంది. ఏమంటే అవి బొత్తిగా నేలబారుగాకూడా ఎగురుతూ పోతున్నాయి.

రంగూన్ వంటి పెద్ద పట్టణంలో వారికి విమానాలంటే వింతవస్తువుకాదు. అయినా ఆధ్వనితో అందరూ విమానాలని చూడ్డానికి క్లబ్ రూమ్‌లోనుంచి బయటకువచ్చేరు. నేను కూడావచ్చేను. రిచ్చార్డుమాత్రంరాలేదు.

బయటికి అతనురాకపోవడంచూచి అతన్ని పిలవడానికని తిరిగి నేను లోపలికి వెళ్లాను. గుమ్మంలో కాలుపెట్టేసరికి కనిపించిన దృశ్యం అపూర్వమైందిగా వుంది.

అప్పటి రిచ్చార్డు ముఖంవున్నంత వికృతంగా మానవమాత్రుడి ఎవడిముఖంగాని ఏ పరిస్థితుల్లోకాని వుండడం నేను చూచివుండలేదు. గదికి మధ్యంగా నిలిచివున్నాడు. మడిచేతులు కట్టుకుని వున్నాడు. కత్తివాటువేసి నానెత్తురుచుక్క కనిపించనట్లు తెల్లపోయిన ముఖంతో ఇంటికప్పు పరికిస్తూవున్నాడు. చెవులకు విమానాలధ్వని వినిపిస్తూవున్నది. కళ్ళకు ఇంటికప్పే కాని విమానాలనీడేనా కనిపించడంలేదు.

ఇంతలో నాకళ్లు అతనివైపు తిరగడం అతను కనిపెట్టినాడు. శరవేగంతో కుర్చీలో కూలబడి ముఖంచాటుగా తిప్పుకున్నాడు.

అప్పటికి విమానాలనుచూడబోయినవారు లోనికి వచ్చేరు. వారుకూడా ఈవింత దృశ్యానికి ఆశ్చర్య చకితులయ్యారు. 'ఒకప్పుడు రిచ్చార్డు విమానచోదకుడు! పాపం!' అని అందులో ఒకడన్నాడు.

ఈ వాక్యం కొరడాదెబ్బవలె నాకుతగిలింది. చిత్తంవికలం అయిపోయింది. ఏస్త్రీకైనా తనభర్తని ఇల్లాచేయడానికి అధికారంవుందా? నాకుధైర్యం ఆగలేదు. క్లబ్బులో ఒకనిమిషంకూడా వుండలేకపోయాను. ఇంటికివచ్చి పడకగదిలో పరుపుమీద బోర్లా

పడుకుని వలవలవా పోవడానికి ప్రారంభించాను.

వెలవెలపోయిన రిచ్చార్డుముఖం నాగుండెల్ని తినివేస్తూవుంది. రిచ్చార్డువిమానచోదన వాంఛ నాకుసవతివలె వుంది. ఈసవతినుండి నాకు విడుమరలేదా? అరికట్టబడ్డ ఈవాంఛతో నాభర్త దినదినానికి దిగనారిపోతూవుండడం ఇప్పటికి నాకు అవగాహనఅయింది.

అయినా కొంతధైర్యం వహించి లేచి ముఖంకడుక్కుని ముఖానికి పవుడరు అద్దుకుని తిరిగి క్లబ్బుకిపోయాను. క్లబ్బులో అందరూ కులాసాగా కబుర్లుచెప్పుకుంటూవున్నారు. నాభర్తకూడా చెలాకీగా కబుర్లు చెబుతున్నాడు.

తరవాత ఎప్పుడుగాని మాభార్యాభర్తలము ఈవిమానముల విషయం ప్రస్తావించుకోలేదు. కాని మాప్రేమజ్యోతియొక్క ప్రకాశమును ఈవిషయం మబ్బులాగ కప్పేదుతూవుందనిమాత్రం అంగీకరింపక తప్పదు.

ఇట్టి పరిస్థితులలో ఒకసంతోష సంఘట్టనముజరిగింది. నాకు నెలతప్పింది. ఇకమా దాంపత్యానికి సుతాకారవుముడికూడా పడనున్నది.

రిచ్చార్డునకుకూడా ఈవిషయం చాలా ఆనందాన్ని కలిగించింది. ఇందు తోమునపటి కంటెకూడా అతడు శాంతచిత్తుడయ్యాడని అనుకున్నాను.

మరి మూడుమాసాలు అతిక్రమించాయి. ఒకనాడు ఉన్నట్టుండి నాచిరునామాకు టెలిగ్రామ్ ఒకటి వచ్చింది. రిచ్చార్డు దానిని విప్పి చూచాడు. 'అమ్మకు ఘోరమైన మోటారు ప్రమాదం. విమానంమీద వెంటనేరావాలి' అని వుంది.

నాపని కొఱుమబ్బులమధ్య ఖైదుచేయబడ్డట్లు అయింది. ఏమైనాసరే వెళ్ళి మాతృదేవి దర్శనంచేయాలనే తహతహ నాకు ఎక్కువయింది.

'తప్పకుండా వెళ్లుదాం' అని అతను అన్నాడు.

'నాకు విమానమంటే వల్లమాలినభయం మానాన్న ఆసంగతి ఎఱుగును. అయినా విమానంమీద రమ్మన్నాడేమి చెపుమా!' అని అనుకున్నాను.

'ఏమీభయంలేదు. విమానాన్ని నేను స్వయంగా నడుపుతాను. స్టీమరుమీద వెళ్ళడమంటే కాలహరణం అవుతుంది. బహుశా మీ అమ్మని తుదిసారి చూడనేలేక పోతావేమోనని నాకు భయంగావుంది.' అని అన్నాడు.

నాగుండె నీరై పోయింది. అయినా బలువు మనిషిని అయిన నేను ఇప్పుడు విమానంమీద ఎట్లాపోగలను? విమానంమీద పోడానికి నాకు ధైర్యంచాలిందికాదు.

'మీఅమ్మను తుదిసారి చూడ్డానికయినా నీవు విమానం ఎక్కితీరాలి' అని అతను అన్నాడు. ఆసమయంలో అతని ముఖంమీద ధైర్యం వలస నెలకొన్నది. ఉత్సాహం ఉత్కృత్తుగ తరళిస్తూవుంది.

'విమానం మీరుస్వయంగా నడుపుతానంటున్నారు. మనకు విమానంఏది? అని నేను అడిగాను.

'మనకు ఒకవిమానంవుంది. ఆసంగతి నీతో చెప్పనందుకు నన్ను మన్నించాలి. మనం ఈవూరికి వచ్చిన కొత్తలోనే ఒక విమానం కొన్నాను. చోదనంచెయ్యడానికి వీలులేకపోయినా ఒక విమానమేనా ఉండనే

460

కంపెనీలో పెద్ద ఉద్యోగంఅయింది. ఉద్యోగంలో చేరటానికి ముందే పెళ్ళిఅయింది. మేము అంత దూరప్రదేశానికి పోవలసివచ్చినందుకు నాతల్లిదండ్రులు మొదట్లో కొంచెం కించపడ్డారు. అయినా మమ్మల్ని మద్రాసు హార్బరులో ఓడమీదకు వాళ్లు సంతోష పూర్వకముగానే ఎక్కించి వీడ్కోలిచ్చేరు.

రంగూన్‌లో మాకు నిర్ణయించబడ్డ గృహం అతి సుందరమైంది. రిచ్చార్డ్డు నన్ను అతి ప్రేమతో చూస్తూవున్నాడు. ఏస్త్రీకి కాని ఇంతటి ప్రేమాస్పదుడయిన భర్త వుండడని నాలో నేను సంబరపడేదాన్ని.

సర్వకాల సర్వావస్థలయందు అతనికి సంతోషం కూర్చాలనే సంకల్పంతో నేను కంటిలో వత్తిపెట్టుకుని పనిచేశేదాన్ని. కాని ఇప్పుడు అతని ముఖంమీద పూర్వంవుండే సహజమైన సంతోషముద్ర కానరావడం లేదు. నడవడిలో పూర్వపు చురుకుతనం కూడా లేదు. విమానాలను గురించి కాని, విమానచోదనాన్ని గురించి కాని అతను ఎప్పుడూ నావద్ద పరాకునైనా ప్రస్తావించడం మానివేశాడు.

నన్ను అతను నిష్కల్మషంగా, గాఢంగా ప్రేమించాడు. నాకోసం అతను అపూర్వమైన త్యాగంచేశాడు. ఇక ఆవిషయమై ప్రస్తావించడం అతని వశంలోదికాదు. అయినా పంజరములో వుంచబడ్డ కీరానికి పూర్వపు చెలాకీ ఎల్లావస్తుంది?

ఒక ఆదివారం మిత్రులతో కలసి మేము ఉభయులమూ క్లబ్బుకి వెళ్లాము. సరదాగా కాలక్షేపం చేస్తున్నాము. ఇంతలో విమానాలవరుస ఒకటి పైన ఎగురుతూవుండడం తెలియవచ్చింది. వాటిధ్వని బ్రహ్మాండ గోళాని పగిల్చేదిగావుంది. ఏమంటే అవి బొత్తిగా నేల బారుగాకూడా ఎగురుతూ పోతున్నాయి.

రంగూన్ వంటి పెద్ద పట్టణంలో వారికి విమానాలంటే వింతవస్తువు కాదు. అయినా ఆధ్వనితో అందరూ విమానాలని చూడ్డానికి క్లబ్ రూమ్‌లోనుంచి బయటకువచ్చేరు. నేను కూడావచ్చేను. రిచ్చార్డ్డుమాత్రంరాలేదు.

బయటికి అతనురాకపోవడంచూచి అతన్ని పిలవడానికని తిరిగి నేను లోపలికి వెళ్లాను. గుమ్మంలో కాలుపెట్టేసరికి కనిపించిన దృశ్యం అపూర్వమైందిగా వుంది.

అప్పటి రిచ్చార్డ్డు ముఖంవున్నంత వికృతంగా మానవమాత్రుడి ఎవడిముఖంగాని ఏ పరిస్థితుల్లో కాని వుండడం నేను చూచివుండలేదు. గదికి మధ్యంగా నిలిచివున్నాడు. మడిచేతులు కట్టుకుని వున్నాడు. కత్తివాటువేసినా నెత్తురుచుక్క కనిపించనట్లు తెల్లపోయిన ముఖంతో ఇంటికప్పు పరికిస్తూవున్నాడు. చెవులకు విమానాలధ్వని వినిపిస్తూవున్నది. కళ్ళకు ఇంటికప్పే కాని విమానాలనైనా కనిపించడంలేదు.

ఇంతలో నాకళ్లు అతనివైపు తిరగడం అతను కనిపెట్టినాడు. శరవేగంతో కుర్చీలో కూలబడి ముఖంచాటుగా తిప్పుకున్నాడు.

అప్పటికి విమానాలనుచూడబోయినవారు లోనికి వచ్చేరు. వారుకూడా ఈవింత దృశ్యానికి ఆశ్చర్య చకితులయ్యారు. 'ఒకప్పుడు రిచ్చార్డ్డు విమానచోదకుడు! పాపం!' అని అందులో ఒకడన్నాడు.

ఈ వాక్యం కొరడాదెబ్బవలె నాకుతగిలింది. చిత్తంవికలం అయిపోయింది. ఏస్త్రీకైనా తనభర్తని ఇల్లాచేయడానికి అధికారంవుందా? నాకుధైర్యం ఆగలేదు. క్లబ్బులో ఒకనిమిషంకూడా వుండలేకపోయాను. ఇంటికివచ్చి పడకగదిలో పరుపుమీద బోర్లా

పసుతుని వలవలవా పోవడానికి ప్రారంభించాను.

వెలవెలపోయిన రిచ్చార్డుముఖం నాగుండెల్ని తినివేస్తూవుంది. రిచ్చార్డువిమానచోదన వాంఛ నాకుసవతివలె వుంది. ఈసవతినుండి నాకు విడుమరలేదా? అరికట్టబడ్డ ఈవాంఛతో నాభర్త దినదినానికి దిగనారిపోతూ వుండడం ఇప్పటికి నాకు అవగాహనఅయింది.

అయినా కొంతధైర్యం వహించి లేచి ముఖంకడుక్కుని ముఖానికి పవుడరు అద్దుకుని తిరిగి క్లబ్బుకిపోయాను. క్లబ్బులో అందరూ కులాసాగా కబుర్లుచెప్పుకుంటూ వున్నారు. నాభర్తకూడా చెలాకీగా కబుర్లు చెబుతున్నాడు.

తరవాత ఎప్పుడుగాని మాభార్యాభర్తలము ఈవిమానముల విషయం ప్రస్తావించుకోలేదు. కాని మాప్రేమజ్యోతియొక్క ప్రకాశమును ఈవిషయం మబ్బులాగ కప్పెదుతూవుందనిమాత్రం అంగీకరింపక తప్పదు.

ఇట్టి పరిస్థితులలో ఒకసంతోష సంఘట్టనముజరిగింది. నాకు నెలతప్పింది. ఇకమా దాంపత్యానికి సుతాకారపుముడికూడా పడనున్నది.

రిచ్చార్డునకుకూడా ఈవిషయం చాలా ఆనందాన్ని కలిగించింది. ఇందుతో మునపటికంటెకూడా అతడు శాంతచిత్తుడయ్యాడని అనుకున్నాను.

మరి మూడుమాసాలు అతిక్రమించాయి. ఒకనాడు ఉన్నట్టుండి నాచిరునామాకు టెలిగ్రామ్ ఒకటి వచ్చింది. రిచ్చార్డు దానిని విప్పి చూచాడు. 'అమ్మకు ఘోరమైన మోటారు ప్రమాదం. విమానంమీద వెంటనేరావాలి' అని వుంది.

నాపని కాఱుమబ్బులమధ్య ఖైదుచేయబడ్డట్లు అయింది. ఏమైనాసరే వెళ్ళి మాతృదేవి దర్శనంచేయాలనే తహతహ నాకు ఎక్కువయింది.

'తప్పకుండా వెళ్లుదాం' అని అతను అన్నాడు.

'నాకు విమానమంటే వల్లమాలినభయం మానాన్న ఆసంగతి ఎఱుగును. అయినా విమానంమీద రమ్మన్నాడేమి చెపుమా!' అని అనుకున్నాను.

'ఏమీభయంలేదు. విమానాన్ని నేను స్వయంగా నడుపుతాను. స్టీమరుమీద వెళ్ళడమంటే కాలహరణం అవుతుంది. బహుశా మీఅమ్మని తుదిసారి చూడనేలేక పోతావేమోనని నాకు భయంగావుంది.' అని అన్నాడు.

నాగుండె సీర్రై పోయింది. అయినా బలువు మనిషిని అయిన నేను ఇప్పుడు విమానంమీద ఎట్లాపోగలను? విమానంమీద పోడానికి నాకు ధైర్యంచాలిందికాదు.

'మీఅమ్మను తుదిసారి చూడ్డానికయినా నీవు విమానం ఎక్కితీరాలి' అని అతను అన్నాడు. ఆసమయంలో అతని ముఖంమీద ధైర్యం వలన నెలకొన్నది. ఉత్సాహం ఉబ్బెత్తుగ తరళిస్తూవుంది.

'విమానం మీరుస్వయంగా నడుపుతానంటున్నారు. మనకు విమానంఏది? అని నేను అడిగాను.

'మనకు ఒకవిమానంవుంది. ఆసంగతి నీతో చెప్పనందుకు నన్ను మన్నించాలి. మనం ఈవూరికి వచ్చిన కొత్తలోనే ఒక విమానం కొన్నాను. చోదనంచెయ్యడానికి వీలులేకపోయినా ఒక విమానమేనా ఉండనే

కులాసా యేనా పొందాలనే ఉద్దేశంతో దాన్ని కొన్నాను. అప్పుడప్పుడు పోయి దాని యంత్రస రియైనస్థితిలో వుంచడానికి తగు పనిచేసివస్తూ వుంటాను. నేను నీకు చేసిన వాగ్దానం తప్ప లేదు. ఒక సారేనా నేను దాన్ని నడిపి వుండ లేదు.'

నానోటివెంట మాటరాలేదు. విమానపు కాబిన్‌లో కూచుని పైకిఎగరడానికి కుతూహల పడుతూ నాఆజ్ఞచేబద్ధుడై ఏమీచేయలేక నిట్టూర్పువిడిచి వస్తూవుండే అతని దృశ్యం అప్పుడు నామనోనేత్రానికి తట్టింది. నాకోసం అతను చేసిన త్యాగం, అతని నీతిబద్ధత నన్ను ముగ్ధురాలినిగా చేశాయి.

ఒక నిముషమేనా ఆగలేకపోయాను. వెంటనే అతని రెండుచేతులూ పట్టుకుని 'ఇదుగో సిద్ధంగావున్నాను. ఇపుడేవచ్చి నీతో విమానం ఎక్కుతున్నాను.' అని అన్నాను.

అతడు ఆనందరాశి అయాడు. దడదడ లాడుతున్న నాగుండెను అదిమిపడుతూ, సాధ్యమైనంత శీఘ్రకాలంలో మాతృదేవత సందర్శనం చేయగోరుతూ, రెండు ముద్దలు నోట్లో వేసుకుని ప్రయాణమయ్యాను. నా భర్త తన ఆఫీసుకు టెలిఫోను చేశాడు.

ఇద్దరం అన్యోన్య కరగ్రహణం చేసుకుని ఏరోడ్రమ్ దగ్గరకు పోయాము. పూర్వముం డే పొంగు అతనిలో తిరిగి కనిపించింది. పంజర లోని కీరము పంజరాన్ని తప్పించుకుని బయట పడుతూన్న విషయం నేను గమనించగలి గాను.

విమానం భగ్నమైనప్పటికీ నాభర్తను చింతాజ్వరంనుండి రక్షించితినిగదా అనే తృప్తితో ప్రాణాలు పాయవచ్చుననే ఉత్సాహం నాకు కలిగింది. గర్భస్థ శిశువుయొక్క-క్షేమమేనా విమానయానానికి నన్ను విముఖురాలిని చేయలేదు. మాతల్లికొఱకు కంటె రిచ్చార్డు కోసమే నేను విమానయానానికి దొరకొన్నాననిపించింది.

నాతల్లి ఆరోగ్యవిషయంలో రిచ్చార్డు కూడా చాలా అలజడి పొందుతూనేవున్నాడు. అయినా విమాన చోదనకృత్యంవలన ఆనందంతో అతని ఆ అలజడి కొంత డిందుపాటు పొందింది.

విమానంలో మేము ఇద్దరమూ ఉపవిష్టుల మయ్యాము. అతని వెనుక నేను. అతనివెన్ను చూస్తూ నేను ధైర్యం అవలంబించేను.

మేము క్రమక్రమంగా ఆకాశంవైపు ఎక్కుతున్నాము. మేము భూమిని ఎప్పుడు వదిలామో నాకు తెలియదు. క్రిందవుంటే తల యెత్తితేకాని కనిపించని పెద్దపెద్ద మేడలన్నీ ఎంతో లోతునవున్నట్లు అనిపించింది. నాకు చెప్పరాని భయంవేసింది. వెంటనే నాభర్త వెన్నుచూసుకొని ధైర్యంవహించాను.

కొంతసేపటికి విమానయానం నాకు పూర్తిగా పరిచయమై భయంపోయింది. ఖేచరులమై ఎదురుగా వస్తూవున్న గాలిని చీల్చుకుంటూ పోతూవున్నాము. ఆ ఆనందం నాకే అమందమైందిగా వుంది. ఇక నాభర్తకు ఎట్లావుండివుండునో నేను వూహించలేను. ఇన్నాళ్లుగ నాభర్తను ఇట్టి ఆనందానికి దూరంచేసిన నామంకుతనానికి నన్ను నేనే తిట్టుకున్నాను.

ఇంతలో ఆకాశాన్ని కారుమబ్బులు అలముకొన్నాయి. మావిమానం వాటిమధ్యగా పోతూవుంది. రిచ్చార్డు మరి[illegible]మెలకువగా చోదనంచేస్తూ వున్నాడు. కాని మేఘాలు

463

మమ్మల్ని చుట్టుముట్టేశాయి. విమానం గిరగిరాతిరుగుతూవుంది. నాకు విమానం భగ్నమైనట్లు అనిపించింది. నాభర్త ప్రతిజ్ఞ చెడిపోకుండ చేయుటకు భగవంతుని నేను పరిపరి విధముల ప్రార్థించుచుంటిని.

రిచ్చార్డు మొగంమీద ఇప్పుడు కొంచె ఆదుర్దా కనిపించడం ప్రారంభించింది. విమానం ఇంకా వలయాకారంగా తిరుగుతూనేవుంది. ఇంతలో విమానం భూమిమీద ఆనింది. రాత్రివేళ. కాబట్టి అల్లంతదూరాన్ని చెట్లచాటునవున్న పల్లెలోని దీపాలు స్పష్టంగా కనిపిస్తూవున్నాయి.

వెంటనే రిచ్చార్డు క్రిందకుదిగి నన్నుకూడ కిందకు దింపినాడు. 'మేఘాలు బొత్తిగా క్రిందినుంచి నడిచాయి. వానిని తప్పించుకోడానికి నేలమీదకు దిగక తప్పిందికాదు. ఆ దిగడం నెమ్మదిగా జరగడానికిగాను వలయాలు ఎక్కువగా తిరగవలసవచ్చింది. ఇక ఈ రాత్రికి ప్రయాణంవద్దు. ఈమైదానంమీదే సుఖంగా గడిపి తెల్లారడంతోటే లేచి వెళ్ళిపోదాం.' అని అన్నాడు.

ఎట్లో ఆరాత్రి అక్కడ గడిపి తెల్లవారడం తడువుగా తిరిగి ప్రయాణమయ్యాము.

మేము మీనంబాకం చేరుసరికి అమ్మ ఆసుపత్రిలో కొంచెం స్వస్థురాలయింది. ప్రాణభయంలేదని డాక్టర్లు అంటున్నారు. మేము అక్కడ మూడువారాలు ఉన్నాము. మూడువారాల్లోను ఆమె గాయాలు చాలవరకు నయమైనాయి. నేను గర్భవతినై ఉన్న విషయం ఆమె తెలుసుకొని చాలా ఆనందించింది. తాను మనమల్ని ఎత్తనున్నందుకు ఆమె ఉబ్బి తబ్బిబ్బు అయింది.

ఇటీవల రిచ్చార్డు శాంతచిత్తుడు, సంతోషమూర్తి అయివుంటున్నాడు. తరుచు అతను నన్ను నిదానించి చూస్తున్నాడు. ఆ చూపుల్లో ఏదో ఏర్పరింపరాని ప్రశ్న గర్భితమైవున్నట్లు నాకు తోచింది. అతనే చెపుతాడు కదా అని నాకు నేనై అతణ్ణి ఏమీ ప్రశ్నింపలేదు.

ఇక రేపు తిరిగి మాప్రయాణమనగా ఆ రాత్రి ఇద్దరమూ ఒక పక్కమీద పడుకున్నాము. అతను నెమ్మదిగాఅన్నాడు: 'మనం తిరిగి విమానంమీద పోవద్దు. ఈసారి ఓడమీదపోదాం. ఈవిమానం ఇక్కడే అమ్మేద్దాం.'

'మనం తిరిగి విమానంమీద ఎందుకు పోగూడదు!' అని నేను అన్నాను.

'నీకు నేను వెనుక వాగ్దానంచేసివున్నాను. నీకోసం నేను విమానయానం విరమించుకొన్నాను. నీకంటె విమానయానం నాకు ఎక్కువదికాదు.' అని అన్నాడు.

దానికి నేను వెంటనే ఏమీ సమాధానం చెప్పలేకపోయాను. చేతులతో అతని ముఖాన్ని నావైపుకు తిప్పుకున్నాను. 'నీవు ఆ వాగ్దానాన్ని మరిచిపోవాలి ఆవాగ్దానంవల్ల నీకు ఎంతటి మనోవైకల్యం కలిగించానో నాకు ఇప్పటికి తెలియవచ్చింది. విమానచోదనంవల్ల కాని నీజీవితానికి పూర్ణానందం లేదని నేను నిజంగుర్తించేను. కాబట్టి మనం తిరిగి రంగూన్ విమానంమీదనే పోదాము.' అని అన్నాను.

'విమానయానం చేస్తూన్నంతసేపూ నీకు వల్లమాలిన భయంగావుంది. అందుచేత తిరిగి విమానంమీద పోడానికి నాకు మనస్కరించడంలేదు.' అని అతను అన్నాడు.

'నీవు సన్నిధిని ఉండగా విమానంమీద

వున్నా నాకు భయంలేదు.' అని నేను అన్నాను. నిజానికి నాకుభయం వున్నమాట నిజమే. అయినా నాభర్తకోసం ఆభయాన్ని చంపుకోడానికి నేను కృతనిశ్చయురాలినయ్యాను.

నాజబ్బలు రెండూ గట్టిగా ప్రేమపూర్వకంగా పట్టుకుని అతను 'మనఃపూర్వకంగా నీవు నేను వివాహం నడపడానికి ఒప్పుకుంటున్నావా?' అని అడిగేడు.

మనఃపూర్వకంగా ఒప్పుకుంటున్నానని నేను చెప్పేను.

అతడు ఆనందంతో ఉద్వేలితుడౌతూ ఆనందబాష్పాలు రాలుస్తున్నాడు. అప్పటి అతని ముద్దులు మోటుగావున్నా మధురాతి మధురములై వున్నాయి. ఇంతవఱకు అతడు త్యాగి. ఇప్పుడు నేను త్యాగిని. వివాహచోదనాన్ని సవతినిగా చూడ్డం నేనిప్పుడు మరిచిపోయాను.

# పాలవెల్లి

రచయిత:

ప్రయాగ కోదండరామశాస్త్రి

(యువ భారతి)

•

ఈవెల్లిలో పాలు లే; వేలనో కాని,
పాలవెల్లి యటంచు బలుకుచున్నారు ?—

•

ఆ గణమ్మునకు నాయకుడు లే; డేలనో
గణనాయకుండంచు గణుతిచేసేరు ?—

•

విఘ్నముల బాపుకొని విజయమ్ము నందగా
విఘ్నేశ్వరుని గొల్చి వేడికొంటారటే !—

•

దొంగ బామును బాయ దొంగనే వేడికొని
దొంగకే బలమిచ్చి దొరనుజేస్తారా ?—

•

ఎలుక నెక్కేదంట ఏనిక మొకమంట
కడుబొజ్జవాడంట కదలనే లేడంట—

•

ఇట్టి సోమరిపోతు ఏలగా వలెనో ?
ఇట్టి సోమరిపోతు ఏల గావలెనో !—

•

తగదురా ? ఈజమీందారీ ప్రభుత్వమ్ము
వెనకయ్య మోసమ్ము వెనక నేయున్నాడు!—

•

కలువులంటా; రేవో తలపులంటారేమొ!
కలువు తలువుల్లోన ఘనతేముందిరా ?—

•

ఎవ్వరెరుగని మాట ఎవ్వరెరుగని పాట
ఈమోసమునకింక నెవడు తల వాంచురా ?—

•

ఈ వెల్లిలో పాలు లే; వేలనో కాని,
పాలవెల్లి యటంచు బలుకుచున్నారు !—